www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 11 జనవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

## అధికారులను అడ్డుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### స్థానికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తాను



**మల్కాజిగిరి, జనవరి 10(నినాదం న్యూస్)**

గౌతమ్ నగర్ డివిజన్ ఐఎన్ నగర్ కాలనీలోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు చెందిన దాదాపు తొమ్మిది ఎకరాల భూమిలో గత 20 నుండి 30 సంవత్సరాలుగా స్థానికంగా పేద ప్రజలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారు. అయితే ఈ యొక్క భూమి దేవాలయమునకు చెందినదిగా ట్రిబునల్ కోర్టు తీర్పు ప్రకారం దేవదాయ శాఖ ఎండోమెంట్ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో బుదవారం స్థానికుల ఇండ్లకు తాళాలు వేస్తున్నారనే విషయాన్ని తెలుసుకుని హుటా హుటిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి అధికారులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి పేద ప్రజలకు కొంత సమయం ఇవ్వాలని అధికారులకు ఆదేశించగా అధికారులు వెంటనే వెనిదిరిగారు. త్వరలోనే ఉన్నతాధికారులతో

మిగతా2లో




## విద్యార్థులు లక్ష్యంతో

# ముందుకెళ్లాలి

- కలలను సాకారం చేసుకునేంతవరకు కష్టపడాలి
- ఘనంగా ముగిసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్పీ, అదనపు కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్):** విద్యార్థి దశ నుండి ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లి వాటిని సహకారం చేసుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రమైన

మిగతా2లో

## కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై

# కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్ )**

ప్రభుత్వ భూములు,చెరువులు నీటి వనరుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లురూ క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లతోకలిసిరెవెన్యూ,నీటిపారుదల,అటవీ,మత్స్య,వ్యవసాయ, హెచ్ఎండిఏ,షుగర్ కేన్, తదితర శాఖల అధికారులతో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు సమస్యలకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా అధికారులతో ఆయా సమస్యలపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువులు,కుంటలు,నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని, కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్ కు ఒక్కో హాస్టల్ కు ఒక్కో జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని, విద్యార్థులకు ఎలాంటి సైకాలజికల్ ప్రాబ్లమ్స్ ఉన్నా పరిష్కరించేలా, వారి చదువు

మిగతా2లో

# నిత్య కృషీవలుడి రాజకీయ అరంగేంట్రం

## జహీరాబాద్ ఎంపీగా పోటీలో సురేష్ రెడ్డి

**జహీరాబాద్, జనవరి 10(నినాదం న్యూస్):** రాజకీయం అంటే వ్యాపారం కాదు, రాజకీయం అంటే వారసత్వం కాదు, రాజకీయం అంటే రౌడీయిజం అంతకన్నా కాదు, రాజకీయం అంటే ప్రజాసేవ, రాజకీయ నాయకుడంటే ప్రజలలోనుండి వచ్చినవాడై ఉండాలి, ప్రజల కష్టాలను తీర్చేవాడు పేదరికంలో నుండి వచ్చిన వాడై ఉండాలి, అన్నిటికి మించి గుండెల నిండా దేశ భక్తి నింపుకున్న వాడై ఉండాలి. రాజకీయ రంగం ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లోకి అడ్మిట్ అవ్వకుండా ఉండాలంటే ఇలాంటి వారు తప్పకుండ పొలిటికల్ లైఫ్ కి శ్రీకారం చుట్టాలి. అయితే అటువంటి క్వాలిఫికేషన్స్, క్వాలిటీస్ అన్ని ఉన్న పెర్సన్ పొలిటికల్ ఫీల్డ్ లోకి ఎంటర్ అవుతా అంటున్నారు. ఎంపీ టికెట్ కావాలని భారతీయ జనతా పార్టీ తలుపు తడుతున్నారు, అయన మరెవరో కాదు ప్రముఖ వ్యాపారవేత్త ఏలేటి సురేష్ రెడ్డి. మృదు స్వభావి, నిరాడంబరుడు, పెద్దల పట్ల గౌరవ భావం కలిగిన వ్యక్తి, పెద్ద పెద్ద చదువులు చదివేసి డాక్టరేట్లు పుచ్చుకోక పోయినా, సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగి జీవితాన్ని



చదివిన జ్ఞాని. కేవలం వంద అంటే వంద రూపాయల జీతంతో జీవితాన్ని మొదలుపెట్టి, ఇప్పుడు వందల మందికి జీతాన్ని, జీవితాన్ని ఇస్తున్న మహా మనిషిగా మారిన వ్యక్తి. తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా వెంకంపల్లి అనే చిన్న పల్లెటూరులో పుట్టిన అయన అందరి మాదిరిగానే కోటి ఆశలతో హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. దీనికన్నా ముందు ఒక విషయం చెప్పాలి. వాళ్ళ అమ్మ నాన్న ఆయన్ని కాన్వెంట్ లో చదివించలేదు. పైగా వారి ఊరిలో ప్రభుత్వ పాఠశాల కూడా లేదు. బడికి వెళ్ళడానికి ప్రతి రోజు ఆరు మైళ్ళు నడవక తప్పింది కాదు బాల్యంలో.

ఇకపోతే మెడికల్ స్టోర్‌లో సేల్స్ బాయ్‌గా మొదటి ఉద్యోగాన్ని మొదలు పెట్టి జీవిత ప్రయాణాన్ని స్టార్ చేశారు. ధైర్యే సాహసే లక్ష్మి అన్న మాటను గట్టిగా నమ్మారు, అందుకే ఆయన జీవితగమనం లో చేసిన పోరాటానికి మెచ్చి విజయలక్ష్మి తనంతట తానె వరించింది. మనిషి ఎదిగిన కొద్దీ ఒదగాలి అన్న మాటను సురేష్ రెడ్డి తూచా తప్పకుండా పాటిస్తారు. అందుకే పెద్దల పట్ల గౌరవభావంతో మసులుకుంటారు. ఇక పోతే తన జీవితంలో తను అందుకోలేని చదువును ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులు అందుకోవాలన్నది అయన ఆశయం, అందుకే ఖాళీ సమయం దొరికిందంటే చాలు, చుట్టుప్రక్కల గ్రామాల్లోని పాఠశాలలు పరిశీలించి అక్కడి లోటుపాట్లను అధికారుల దృష్టికి తీసుకెళుతూ ఉంటారు. అంతే కాదు తనవంతుగా సహాయ సహకారాలు కూడా అందిస్తూ

మిగతా8లో



## అధికారులను అడ్డుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడి స్థానికులకు తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, ఏ.కే. మురుగేష్, రావుల అంజయ్య, సిద్ధిరాములు, బైరు అనిల్, కేబుల్ రమేష్, ఢిల్లీ పరమేష్, రాజేష్, శ్రీనివాస్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

విషయంలోనూ శ్రద్ద తీసుకొని పర్యవే క్షించేలా చర్యలు తీసుకోవాలని,అదే విధంగా టీచర్ల తో కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. జహీరాబాద్ ట్రైడెంట్ చక్కెర కర్మాగారం రైతులకు చెల్లించాల్సిన బకాయలు, తీసుకున్న చర్యలపై సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ, ఆర్డీవోలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మైనంపల్లి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ







**మల్కాజిగిరి,జనవరి 10 (నినాదం న్యూస్)** జనహృదయనేత మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని దుర్గా ఓల్డ్ ఏజ్ హోమ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ బోయిన ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మైనంపల్లి మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించి, పేదవారికి మరెన్నో సేవలు చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచందర్, వేణు నాయుడు, సుమలత యాదవ్, గ్యార ప్రవీణ్, కొమురయ్య, లక్ష్మణ్, సిపిఐ నాయకులు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలి







(మొదటి పేజీ తరువాయి..)

సంగారెడ్డి సెంట్ ఆంథోని జిల్లా పరిషత్ పాఠశాలలో గత మూడు రోజులుగా విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనలకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 861 ప్రదర్శనలు వచ్చాయి. చివరిరోజు అయిన బుధవారం ముగింపు కార్యక్రమానికి ఎస్పీ, అదరపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యం తో ముందుకు వెళ్లాలన్నారు. కన్న కలలు నిజం చేసుకోవడానికి విద్యార్థులు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వైజ్ఞానిక ప్రదేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ,ద్వితీయ స్థానాలలోని పదిమంది కి, ప్రాథమికోన్నత స్థాయిలో పదిమందికి, ఉపాధ్యాయ విభాగంలో ఇద్దరి ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపికలు అందజేశారు.

**అత్యుత్తమ ప్రదర్శనలు 23.......**

జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో 23 ప్రదర్శనలు అత్యుత్తమముగా ఎంపిక చేశారు. ఎస్. సులక్షణ శ్రీ సాయి శివ హై స్కూల్ సంగారెడ్డి, ఎస్. అఖిల శ్రీ సెయింట్ ఆంథోనీ హై స్కూల్ విద్యానగర్ సంగారెడ్డి, ఎం భద్ర జెడ్ పి హెచ్ ఎస్ బొంతపల్లి, జస్వంత్ రెడ్డి టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ హత్నూర, బసవలింగేశ్వరుడు జెడ్ పి హెచ్ ఎస్ పోతిరెడ్డిపల్లి సంగారెడ్డి, జయవర్ధన్ జెడ్ పి హెచ్ ఎస్ ముత్తంగి, సానియా జి ఎన్ హెచ్ ఎస్ సదాశివపేట, సౌమ్య జెడ్ పి హెచ్ ఎస్ పోతిరెడ్డిపల్లి సంగారెడ్డి, నిజాం ఎంపీయుపిఎస్ నందిగామ పటాన్చెరు, వి. జాహ్నవి సెంట్ ఆంటోనీ హై స్కూల్ విద్యానగర్ సంగారెడ్డి, టి. అంబేద్కర్ జడ్.పి.హెచ్.ఎస్ అనంతసాగర్, ఎండి మిస్బా త్రివేణి టాలెంట్ స్కూల్ పటాన్చెరు, మోహన్ సింగ్ త్రివేణి టాలెంట్ స్కూల్ పటాన్చెరు, సాయి కిరణ్ జెడ్ పి హెచ్ ఎస్ ఆత్మకూర్ సదాశివపేట, కే నందిని టీఎంఎస్ రాయికోడ్, ఆర్. వర్షిణి శ్రీ సాయి శివ హై స్కూల్ పటాన్చెరు, జోహెల్ సెయింట్ ఆంథోనీ హై స్కూల్ విద్యానగర్ సంగారెడ్డి, ఎస్. దుర్గాప్రసాద్ జెడ్ పి హెచ్ ఎస్ రుద్రారం, ఎస్. సాయి కృష్ణ ప్రసాద్ కరుణ హై స్కూల్ సంగారెడ్డి, బి.గీతిక విద్యా భారతి ఉన్నత పాఠశాల ఆర్ సి పూర్, కన్సోలేషన్ ప్రైస్ బి. నిత్య సెయింట్ ఆంటోనీ హై స్కూల్ శాంతినగర్ సంగారెడ్డి, ఉపాధ్యాయుల పరిషణలో పి. సిద్ధారెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ కోర్పోల్ చౌటకూర్, పి సుశీల జెడ్ పి హెచ్ ఎస్ తాటిపల్లి మునిపల్లి తదితరులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

# పోచమ్మతల్లికి బంగారు బొట్టు..

**భీమదేవరపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోనికొత్తకొండ గ్రామం లో గల గ్రామ దేవత పోచమ్మతల్లికి బంగారు బొట్టు కొత్తకొండ గ్రామానికి చెందిన నరసింహ చారి బహుకరించారు. బుధవారం కొత్త కొండలు నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో 25 వేల విలువగల బంగారు బొట్టు బిళ్ళను పోచమ్మ తల్లికి కాసుల నరసింహచారి, ధర్మపత్ని ఝాన్సీరాణి , కుమారుడు కాసుల శ్రీకర్ లు ఈరోజు గుడిలో పూజ అనంతరం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కులస్తులు ఉప్పుల రాజయ్య, ఉప్పుల కుమారస్వామి, సంపత్, ఎర్రోజు వినయ్, కాసుల అభిలాష్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



# వేగవంతంగా అభయహస్తం దరఖాస్తుల నమోదు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీల అభయహస్తం దరఖాస్తుల పరిశీలన కంప్యూటర్ కార్యక్రమం వేగవంతంగా చేసినట్లు ఎంపీపీ రఘు ప్రసాద్ ఎంపీడీవో తెలిపారు ఈ సందర్భంగావివిధ గ్రామ పంచాయతీల నుండి వచ్చిన14726 దరఖాస్తులను కంప్యూటర్ రీకరణ కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్న వారి పామిరెడ్డి పల్లి1023, చీకర్ చెట్టు తాండ 237 , చిలకటోన్ పల్లి159, అమ్మపల్లి566, అనకాపల్లి తాండ319, బుగ్గ పల్లి తాండ91, జంగమయ్యపల్లి791, మద్ది గట్ల764, వెల్టూర్1466, బలిజపల్లి766, మోజర్ల828, గట్ల ఖానాపూర్836, స్కూల్ తండా248, ముందరి తాండ202, పెద్దమందడి1838, మనగిళ్ల1223, మంగంపల్లి248, వీరాయి పల్లి464, చిన్న మందడి655, అల్వాల496, జగత్ పల్లి772, దొడగుంటపల్లి724 వివిధ అంశాలను ప్రభుత్వ అధికారులు పరిశీలిస్తూ వీటితోపాటు ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఇచ్చిన దరఖాస్తులను కూడ ఆ శాఖల వారీగా ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించడం బాధ్యతాయుతంగా అధికారులు చర్యలు తీసుకున్నారని ఎంపీడీవో తెలిపారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 11 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియతమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మైనంపల్లి హనుమంతరావు 58వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. మూడు మూడు డివిజన్లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద మొత్తంలో పాల్గొని లాంగ్ లీవ్ హనుమంత్ అన్న నినాదాలతో అభినందనలు తెలిపారు. మొదట రాజీవ్ సర్కిల్ అల్వాల్లో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం మచ్చ బొల్లారం గవర్నమెంట్ హై స్కూల్ పిల్లల మధ్య కేక్ కట్ చేసి పండ్లు. గణేష్ టెంపుల్ పార్కులో పాల్గొని పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, కృష్ణ గౌడ్, ఎస్.కె అప్సర్ బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి. నల్ల బలవంత రెడ్డి , నాగేశ్వరరావు.చిట్టిబాబు, సూర్య కిరణ్ ,దేవేందర్, ,సంతోష్ రెడ్డి, సంజు కుమార్, సంతోష్ సాగర్, సర్వేష్ యాదవ్ , ఉదయ్, నిరంజన్ శ్రీశైలం యాదవ్, కిట్టు, భాస్కర్, పుట్నాల కృష్ణ,, విగ్నేశ్వర రెడ్డి, అక్రమపా ష ,షేక్ గౌస్ ,వెంకటేష్ గౌడ్ ,వీనస్ మేరీ ,పద్మ, కవిత. భవిత, శకుంతల నాయుడు, శశికళ రమాదేవి ,జ్యోతి, లక్ష్మి, కుసుమ గాంధీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్):** టిఎస్ మోడల్ స్కూల్ మహేశ్వరం (తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల) నందు 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో గల 100 సీట్లకు మరియు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆన్లైన్ ద్వారా ఈనెల 12వ తేది నుండి ఫిబ్రవరి 22వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఏప్రిల్ 7వ తేదీన ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష మరియు మధ్యాహ్నం 2గంటల నుండి సాయత్రం 4గంటల వరకు 7వ తరగతి నుండి 10వ తరగతులలో గల ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష వుంటుందని తెలిపారు.దరఖాస్తు రుసుం జనరల్ విద్యార్థులకు రూ.200 మరియు ఎస్సీ,ఎస్టీ, బీసి,దివ్యాంగులకు,ఇతర విద్యార్థులకు రూ.125 వుంటుందని తెలిపారు.హల్ టికెట్స్ ఏప్రిల్ 1వ తేది నుండి ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవాలని



పేర్కొన్నారు.మిగతా వివరాల కోసం http://telanganams.cgg.gov.in వెబ్సైటులో సంప్రదించగలరు.మరిన్ని వివరాల కోసం 9849746567 మరియు 9603150011 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.

## నూతన సిఐని సన్మానించిన అల్వాల్ ప్రెస్క్లబ్ ప్రతినిధులు



**అల్వాల్, జనవరి 10( నినాదం న్యూస్) :** అల్వాల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సిఐ రాహుల్ దేవ్ ను బుధవారం అల్వాల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ.. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు రాములు గౌడ్ (సాక్షి), మధుసూదన్ రెడ్డి (ఆంధ్రప్రభ), చంద్రశేఖర్ (ప్రజాదర్బార్), శివ కుమార్ (నినాదం) విలేకరులు ఉన్నారు.

## ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు



**ఆల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్):** ప్రజా బాంధవుడు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు జన్మదిన వేడుకల కార్యకర్తలు అభిమానంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 135 డివిజన్ వెంకటాపురం కంటెస్టెంట్ కార్పొరేటర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కేకు . పండ్లు. బుక్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేంద్రనాథ్, ఎస్కే ఆఫ్ సెల్ సంతోష్ సాగర్, సాయికుమార్, నిరంజన్, వీనస్ మేరీ, పద్మ, బబి త, కవిత, శశికళ ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి అండ..

**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్):** అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచి పహాడీషరీఫ్ పోలీసులు మానవత్వాన్ని చాటు కున్నారు. గత నెలలో మృతి చెందిన సదానం దం అనే కానిస్టేబుల్ కుటుంబానికి తోడ్పాటు నివ్వాలని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వ హిస్తున్న అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విరాళాలుగా రూ.1.70 లక్షలను జమ చేశారు. మంగళవారం నగదును మృతుడి భార్యకు ఇన్ చార్జి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాస్, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.





## త్వరతగతిన పనులు పూర్తి చేయాలి

**ఇల్లందు,జనవరి 10(నినాదం న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని జేకె సీఈఆర్ క్లబ్ లో నిర్మాణంలో ఉన్న మినీ స్టేడియం పనులను బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు.నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రెండు నెలల వ్యయంలోనే నిర్మాణ పనులను త్వరతరగతిన పూర్తిచేసి ప్రజలకు క్రీడాకారులకు సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా స్టేడియం చుట్టూ కాంపౌండ్ వాల్ వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ తదితర కావాల్సిన నిధుల ఎస్టిమేట్ ను తయారు చేయాలని సూచించారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ



**అల్వాల్, జనవరి10 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని వివిధ కాలనీలలో శ్రీరామజన్మ భూమి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ కార్యక్రమాన్ని రామభక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. జనవరి 22న అయోధ్యలో శ్రీ రామ మందిరం ప్రతిష్ట జరగనున్నందున ప్రతి ఇంటికి శ్రీరామ స్పర్శ అక్షింతలతో పాటు, అయోధ్య శ్రీరామ మందిర ఆహ్వాన పత్రాన్ని ఇంటింటికి అందజేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అల్వాల్ సర్కిల్ భవాని నగర్, బి బి ఆర్ కాలనీ ఇంటింటికి అక్షంతలు అందజేశారు. బిజెపి సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్, అంబికా గౌడ్, విజయ్ కుమార్ దుర్గారావు ,రమేష్,తదితరులు ఉన్నారు.

## గద్దర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**అల్వాల్, జనవరి 10 (నినాదం న్యూస్):** గద్దర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్ లో గల గద్దర్ నివాసానికి విచ్చేసి, మా బోధి విద్యాలయంలోని గద్దర్ సమాది వద్ద ఆయన నివాళులర్పించారు. వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులు బట్టి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ భార్య విమల, కూతురు వెన్నెల, కొడుకు సూర్యం, తదితరులు ఉన్నారు.




## రఘునాధపాలెం పాస్టర్స్ ఫెలోషిప్ 2024 నూతన కమిటీ ఎన్నిక

**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్):** రఘునాధపాలెం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ 2024 నూతన కమిటీని బుధవారం శిలోయం మినిస్ట్రీస్ ఫౌండర్ లింగాల జయరాజు పాస్టర్ చర్చ్ వి వెంకట పాలెం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్గా నందిపాటి అభిషేక్, ప్రెసిడెంట్ గా లింగాల జయరాజు, వైస్ ప్రెసిడెంట్ గా నల్లగట్ల లాజర్, జనరల్ సెక్రెటరీగా వంగూరి వినయ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా పల్లె పోగు ప్రశాంత్ కుమార్, ట్రెజరీగా రేవూరి జయరాజు, గౌరవ అధ్యక్షులుగా బోడ దానియేలు, గౌరవ సలహాదారుగా ఏసుదాసు, ఈ సి మెంబర్స్ గా సురపల్లి త్యాగరాజు, ఎడ్లపల్లి యోసేపు, కంటెపూడి సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఎనిమిది రోజులు రైల్వే గేటు మూత...

**కారేపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** కారేపల్లి, ఇల్లందు రైల్వే గేటు ఈనెల 11 నుండి 8 రోజులు మూసి ఉంటుందని రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. రైల్వే లైను రిపేరు పనులు ఉండటంతో తిరిగి ఈనెల 19న గేటు ఓపెన్ చేయటం జరుగుతుందని ప్రయాణికులు గమనించాలని తెలిపారు.

## దహెగాం మండల సర్వోతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

● డా.పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే



**సిర్పూర్, జనవరి 10(నినాదం న్యూస్):** దహెగాం మండల సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యలయంలో జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

మారుమూల మండలం అయిన దహెగాం సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. పెండింగ్ రోడ్లు, బ్రిడ్జిలు మరియు ఇతర అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఇంఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణ, జెడ్పీటీసీ తాళ్ళపల్లి రామారావు, ఎంపిపి కంభగౌని సులోచన, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎమ్మార్వో కవిత, మండల విద్యాధికారి భిక్షపతి మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.





# మైనంపల్లి పుట్టినరోజు సందర్భంగా... పలు సామాజిక సేవ కార్యక్రమాలు

● చిల్డ్రన్స్ హోమ్‌లో పిల్లలకు బుక్స్, పెన్స్, పెన్సిల్స్‌తో పాటు 25 కిలోల రైస్ బ్యాగ్, నిత్యవసర సరుకులు పంపిణీ



**మల్కాజిగిరి, జనవరి 10(నినాదం న్యూస్)** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు సందర్భంగా వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ల శ్రీనివాస్, పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ శక్తి నగర్ లోని ఆశా కిరణ్ చిల్డ్రన్స్ హోమ్ లో స్కూల్ పిల్లలకు 25 కిలోల రైస్ బ్యాగ్, నిత్యవసర సరుకుల పాటు, పిల్లలకు బుక్స్, పెన్స్, పెన్సిల్స్ ను అందజేశారు. అనంతరం పిల్లలకు పండ్లు, టిఫిన్స్ ను ఏర్పాటు చేశారు. పిల్లలతో కేక్ కట్ చేయించి మైనంపల్లికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ప్రియతమ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ వేగవంతం చేయాలి

● కలెక్టర్ వీ.పీ గౌతమ్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 10(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, బుగ్గవాగు సాగు నీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్ట్ ల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పాలేరు లింక్ కాల్వ క్రింద చేపట్టాల్సిన 1717.35 ఎకరాలకు గాను, 1570 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ ప్యాకేజి-53, ప్యాకేజి-54 గాను ఖమ్మం జిల్లా పరిధిలో ఇంకనూ 34.20 ఎకరాల భూసేకరణ పూర్తి చేయవలసి వున్నదన్నారు. భూసేకరణ పనులు పూర్తి చేసి, పాలేరుకు గోదావరి జలాలను తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు . సత్తుపల్లి ట్రంక్ కాల్వకు గాను 325.30 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి అవార్డ్ పాస్ చేశామన్నారు. మున్నేరు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణ నిమిత్తం వ్యవసాయ, వ్యవసాయేతర భూమి ఎంత సేకరించాలో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయేతర భూమిని గజాల్లో, వ్యవసాయ భూమిని ఎకరాల్లో చూపాలన్నారు. ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారము గ్రామముల వారీగా సమీక్ష నిర్వహించారు . త్వరితగతిన అవార్డ్ పూర్తిచేసి, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, డిప్యూటీ సిఇ ధన్ కుమార్ రెడ్డి, ఎస్ఇలు ఆనంద్, శ్రీనివాస రెడ్డి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఇర్రిగేషన్ ఇఇలు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

● కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మైనంపల్లి శివంక్ బాబు

**మల్కాజిగిరి, జనవరి 10(నినాదం న్యూస్):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవం సందర్భంగా ఆనంద్ బాగ్ సినీ పోలీస్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మైనంపల్లి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మైనంపల్లి శివంక్ బాబు పాల్గొని కేక్ కటింగ్ చేసి, జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, కొండ గౌడ్, సంపత్ గౌడ్, సంతోష్ రాందాస్, బాబు, సత్యనారాయణ, కన్నా, అజాం భాయ్, సంజయ్, పార్థసారథి, యాదగిరి, నరేష్, ఇస్త్రారి, ఎం ప్రసాద్ యాదవ్, శ్రీరామ్, శ్రీధర్, శోభన్, అమర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





# మానవత్వం చాటుకుంటున్న ఫోటోగ్రాఫర్స్



**కోదాడ, జనవరి 10 (నినాదం న్యూస్):** కోదాడలో గత ఐదు నెలల క్రితం మర్ల శేఖర్ రెడ్డి హైదరాబాదులో ఫోటో షూట్ కి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆకుపాముల వద్ద కారు ప్రమాదానికి గురి కావడంతో తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో చికిత్స చేయించుకొని ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శేఖర్ రెడ్డి పది రూపాయల కుటుంబ భరోసా సభ్యుడు కావడంతో మన తోటి ఫోటోగ్రాఫర్లకు ఎంతో కొంత సహాయం చేసి ఆదుకుందామని కుటుంబం భరోసా పథకాన్ని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సాయం అందించడానికి ముందుకొస్తున్న ఫోటోగ్రాఫర్ లందరికీ అభినందనలు ఇలానే ఈ ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలని కోరుకుంటున్నానని జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు యాదగిరి, గౌరవ సలహాదారు బొమ్మల వెంకన్న, కుటుంబ భరోసా జిల్లా ఇన్చార్జ్ గొట్టం రవి, కోదాడ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, కోశాధికారి వత్సవాయి ఉపేందర్, కార్యవర్గ సభ్యులు ఎలమంది రమేష్, శ్రీరామ్ స్టూడియో శ్రీరామ్, ఫోటోగ్రాఫర్లు న్యూ జెమినీ ఉపేందర్, పొందూరు నాగరాజు, మిక్సింగ్ నరసింహారావు, కృష్ణ, అంజలి స్టూడియో మనీ, పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇప్పించండని మంత్రికి వినతి

- పంచాయతీ పర్సన్ ఇంచార్జిగా సర్పంచ్‌లకే అధికారం ఇవ్వాలి
- జిల్లా సర్పంచ్‌ల గౌరవ అధ్యక్షులు అంజనీ ప్రసాద్



**జమ్మికుంట, జనవరి10 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీల పరిధిలో చేసిన అభివృద్ధి పనులకు సర్పంచ్‌లకు రావలసిన పెండింగ్ బిల్లులను ఇప్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా సర్పంచ్ ల గౌరవ అధ్యక్షులు అంజనీ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. బుధవారం మానకొండూరు మండలం నిజాయితీ గూడెం లో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని జిల్లా గౌరవ అధ్యక్షులు అంజనీ ప్రసాద్, హుజురాబాద్ మండల సర్పంచులు కలిసి గత 5 సంవత్సరాలలో గ్రామాలలో చేసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను సత్వరంగా ఇప్పించాలని కోరారు. జనవరి నెలతో సర్పంచుల పదవీకాలం ముగియనుండడంతో, నూతన సర్పంచ్ ల ఎన్నికలు వాయిదా పడితే స్పెషల్ ఆఫీసర్లను నియమించకుండా ప్రస్తుత సర్పంచులకే గ్రామపంచాయతీ పర్సన్ ఇంచార్జ్ ఇచ్చి కొనసాగించాలని విజ్ఞప్తి చేయగా, మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. అనంతరం మంత్రిని సర్పంచులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు మేడి అంజయ్య, నేరెళ్ల మహేందర్ గౌడ్, బింగి కరుణాకర్, వంశీధర్ రెడ్డి, బొల్ల మురళీధర్,మామిడి సతీష్, రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి, బొల్ల వేణు, రాజు, బొట్ల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అభాగ్యులకు అండగా నిలవడమే హిర ఫౌండేషన్ లక్ష్యం

- ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఉపాధ్యక్షులు ముఫ్తి ఖియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** పేదలకు సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ కరీంనగర్ పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ తెలిపారు. బుధవారం నగరంలోని 18వ, 19వ డివిజన్ పరిధిలోని సాలేహ్ నగర్, షేఖాబి కాలనీ, స్వామి కాలనీ, సింహాద్రి కాలనీ, లక్ష్మీనరసింహ కాలనీ, రేకుర్తి కంటి ఆసుపత్రి ప్రాంతంలో హిర ఫౌండేషన్ వింటర్ ప్రాజెక్టు 2024 ద్వారా ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో 600 మందికి బ్లాంకెట్లను చలికాలం దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఫ్తి మహమ్మద్ ఖియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ హిర ఫౌండేషన్ కరీంనగర్ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రంజాన్ మాసంలో పేదలకు నిత్యవసర సరుకులతో పాటు, బట్టలు అందించడం, బక్రీద్ మాసాన్ని పురస్కరించు కొని మాంసం పంపిణీ కార్యక్రమం, శీతాకాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణీ, గ్రామాల్లో అవసరం ఉన్న చోట మస్జీదుల నిర్మాణం, మిలదున్నబి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ, మహనీయ మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు చేసి ముస్లిం సమాజాన్ని చెడు మార్గం గుండా వెళ్లకుండా సన్మార్గంలో తీసుకువచ్చే విధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేస్తున్నామని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు దాతలు విరివిగా విరాళాలు అందించి, హీరా ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు హాఫిజ్ అహ్మద్ హిష్టి, కలీం శరీఫ్, హాఫిజ్ ఫరీద్ హాఫిజ్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలాన్ల గడువు పెంపు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 10 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల గడువు తేదీని జనవరి 31 వరకు పొడిగించిందని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద తాత్కాలిక ట్రాఫిక్ చలానా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు.

## సాయి నగర్ చౌరస్తాలో... ఘనంగా మైనంపల్లి పుట్టినరోజు వేడుకలు



**మల్కాజిగిరి, జనవరి 10(నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాయకులు గుండ్లా నిరంజన్, పీవీ సత్యనారాయణ, సిరిగిరి రాజు, వైనాల ప్రవీణ్, ఫరీద్, రామచందర్, పిట్ల శ్రీనివాస్, సుమలత యాదవ్, పుష్పలత, కనక లక్ష్మి, విజయలక్ష్మి, గ్యార ప్రవీణ్, శంకర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు

## ఎవరు నామినీ బినామీ ఎవరో కరీంనగర్ ప్రజలకు తెలుసు

- మీడియా సమావేశంలో గుగ్గిలపు రమేష్



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్ ):** యాదగిరి సునీల్ రావు సెలెక్టెడ్ అజ్ఞాని అని ఎలెక్టెడ్ మేయర్ మాదిరిగా మాట్లాడడం లేదని, నామిని ఎవరో, బినామీ ఎవరో కరీంనగర్ నగర ప్రజలకు బాగా తెలుసని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని, నోటికొచ్చినట్లు మాట్లాడితే తిరిగి అదే స్థాయిలో ప్రతిఘటనలు తప్పవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, మేయర్ సునీల్ రావుకు హితవు పలికారు. బుధవారం ఏర్పాటు,చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ళపు రమేష్ మాట్లాడుతూ,సునీల్ రావు ప్యారాచూట్ లీడర్ కాకుంటే తెలంగాణ ఉద్యమంలో అతడి పాత్ర ఏ మేరకు ఉందో శ్వేతా పత్రం విడుదల చేసే దమ్ముందా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్సు తెగ పొగుడుతున్న సునీల్ రావు తిరిగి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్లో చేరుతారా అనే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. చరిత్ర గురించి నీతులు చెప్పే సునీల్ రావు కాంగ్రెస్ లో గోతులు తవ్వి పైకి వచ్చారని ఆరోపించారు. నీ గత చరిత్రను తవ్వితీస్తే కరీంనగర్లో తిరగలేవని హెచ్చరించారు. రాజకీయ అవగాహన రాహిత్యంతో పసలేని ఆరోపణలు చేసి చరిత్రలో సునీల్ రావు స్రాప్ గా రుజువయ్యాడని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ పై పర్సనల్గా విమర్శలు చేసి నవ్వుల పాలయ్యాడని దుయ్యబట్టారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం సుమారు 8000కోట్ల అభివృద్ధి పనులను తీసుకొచ్చిన ఘనత ఎంపీ బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందన్నారు.



## బీఆర్ఎస్ విద్యార్థి విభాగం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కరీంనగర్, జనవరి 10 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కరీంనగర్ నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ రూపొందించిన 2024 క్యాలెండర్ ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ, భారాస ప్రతిష్టకు విద్యార్థి నాయకులు నిరంతరం విద్యార్థుల పక్షాన విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కర్ర సూర్య శేఖర్, అశోక్ రెడ్డి, గాలిబ్ వేణు, మాడిశెట్టి అజయ్ కుమార్,జంగపెల్లి వినోద్,జక్కినపల్లి ప్రశాంత్, కొంకటి మధు, మహేష్, బొంకూరి అశోక్, మెడిచేలిమి సాయిరాం, బెజ్జంకి దీపక్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఆందోళన చెందనవసరం లేదు



**కరీంనగర్, జనవరి 10(నినాదం న్యూస్):** కరీంనగర్ జర్నలిస్టులు ఆందోళన చెందవసరం లేదు. వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాల విషయంలో రాష్ట బిసి సంక్షేమ, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గురించి కొందరు తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నాం . జర్నలిస్టు ఇంటి స్థలంలో జర్నలిస్టులు కానీ వారికి కేటాయించడం సరికాదని మంత్రి ఉద్దేశం జర్నలిస్టుకే మాత్రమే ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు తప్ప వేరే కాదు స్థలాల కేటాయింపులో సీనియారిటీ పాటించలేదని, చాలామంది అర్హులకు రాలేదని జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టకి తీసుకువచ్చినారు చాలామంది జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు స్థలాలు రాని జర్నలిస్టుల జాబితాను రూపొందించి మంత్రి సంఘం ప్రతినిధులను కోరారు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇప్పించే విషయంలో మంత్రి గారు కృతనిచ్చాయంతో ఉన్నారు. కొనదరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మకుండా జర్నలిస్టులు ఐక్యతతో ఉండీ జాబితాను రూపొందించాలని కోరారు.

## విద్యార్థినులకు రక్షణ కవచం స్నేహిత




**జమ్మికుంట, జనవరి 10 (నినాదం న్యూస్):** పాఠశాలల్లో , కళాశాలల్లో చదివే పిల్లలకు స్నేహిత చక్కటి రక్షణ కవచమని జమ్మికుంట మండల విద్యాధికారి వి. శ్రీనివాస్ తెలిపారు. ఈనాడు సమాజములో అఘాత్యాలు పెచ్చుమీరి పోతున్నాయని వాటిని అరికడ్డం అందరి బాధ్యత అని తొమ్మిదినెలల పిల్లల నుండి తొంభై యేండ్ల వయస్సు వాల్లకు రక్షణ లేకుండా పోతుందని అందుకు స్నేహిత అండగా ఉంట్టుందని ఈ కార్యక్రమ అధ్యక్షులు జిల్లాపరిషత్ బాలికల ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్ తెలియజేశారు. సెప్టిటచ్చు, అన్సెప్టి టచ్చు గురించి చైల్డ్ వెల్ఫేర్ అధికారి రోహిణి విద్యార్థులకు వివరించారు. సమాజములో అనేక దురాఘాతాలు జరుగుతున్నాయని మీ ఉపాధ్యాయుల ద్వారా వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకొనీ వాటిని పాటించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆ సదానందము తెలిపినారు. ఏఈఓ లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు విలువలు నేర్చుకొని చక్కగా జీవిస్తూ సమాజానికి ఎరుకపరుచాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో స్థానిక వైద్యాధికారులు,అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపులో దొంగతనం

- గమనించిన తోటి ఉద్యోగి
- పట్టుకొని పోలీసులకు అప్పగించిన అధికారులు
- ఈవో ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



**మల్యాల,జనవరి 10(నినాదం న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో హుండీ లెక్కింపులో దొంగతనం చోటుచేసుకుంది. గత కొద్ది రోజుల క్రితం ఆలయంలో లెక్కింపు సంధర్భంగా జరిగిన బంగారం దొంగతనాన్ని మరువకముందే ఆలయ ఉద్యోగి దొంగతనానికి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఆలయ అధికారులు కొండగట్టులో భక్తుల కానుకాలతో నిండికున్న హుండీలను లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా కొండగట్టు ఆలయంలోని లడ్డు తయారీ కేంద్రంలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగి కొలకాని రవి కూడా లెక్కింపులో సిబ్బందితోపాటు పాల్గొన్నాడు. అయితే హుండీ లెక్కింపులో పాల్గొన్న రవి ఉండి డబ్బులు లెక్కిస్తున్నట్టు నటిస్తూ అందులో నుంచి 11 వేల పది రూపాయలు దొంగిలించి దాచుకున్నాడు. అయితే అది గమనించిన అధికారులకు తెలియజేయడంతో ఆలయ అధికారులు మల్యాల పోలీసులకు సమాచారం అందించారు. దొంగతనం చేశాడని భావిస్తున్న రవి వేసుకున్న దుస్తులను సోదా చెయ్యగా 22 ఐదు వందల రూపాయల నోట్లు, ఒక పది రూపాయల నోట్లు అతని వద్ద లభించాయి. దీంతో అతనిని మల్యాల పోలీస్ స్టేషన్ తరలించారు. కొండగట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి టంకసాల వెంకటేష్ ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ అశోక్ తెలిపారు.

# పల్లె ప్రకృతి వనం ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- వెలుగులోకి రాని గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం
- కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ

**జమ్మికుంట, జనవరి10( నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల లోని సిరిసేడు,భోగంపాడు గ్రామాల పల్లె ప్రకృతి వనాలను గత ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు జెసిబి సహాయంతో పూర్తిగా తొలగించి ధ్వంసం చేయగా మండల కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అగ్గర్ పాషా ఇతర నాయకులు పరిశీలించారు.. పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వానలు ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు వేగంగా దర్యాప్తు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత 4 సంవత్సరాలు గా వివిధ రకాల చెట్లను లక్షలు ఖర్చు చేసి కంటి రెప్పలా కాపాడితే భూ కబ్జాదారులు ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందని, ఇది జరిగి మూడు రోజుల కావస్తున్న సిరిసేడు, భోగంపాడు, గ్రామపంచాయతీల సర్పంచులు ,వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు, చోద్యం చేస్తూ వారికి సంబంధం లేనట్టుగా వ్యవహరించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ రెండు రెండుసార్లు దొంగతనం జరిగినప్పటికీ పాలకమండలి దొంగ ఎవరు అనే విషయాన్ని గుర్తించకపోవడం శోచనీయమని ఎద్దేవా చేశారు. పల్లె ప్రకృతి వనాన్ని కూడా ట్రాక్టర్ బ్యాటరీ విధంగానే పట్టించుకోకుండా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండడం వెనుక అసలు ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన వారి వెనుక ఎంతటి పెద్ద ప్రజా ప్రతినిధుల హస్తం ఉన్న వారి పైన తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వ ఆస్తులను విధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని లేనియెడల ఇలాంటి దుండగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల మైనారిటీ సెల్ అద్యక్షులు అజ్గర్, కాంగ్రెస్ నాయకులు భోగం శ్యామ్, మురహరి నరేందర్ ,రేనుకుంట్ల సారయ్య,మర్రి సాయి, రేణుకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు



# కోర్టు ఉత్తర్వులతో అవిశ్వాసానికి బ్రేక్...

- వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన ఆర్డీఓ
- హాజరైన 10 మంది ఎంపీటీసీలు...

**మల్యాల, జనవరి 10 (నినాదం న్యూస్) :** మల్యాల ఎంపీపీ మిట్టపల్లి విమలపై ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మాణం (ఓటింగ్) ప్రక్రియ కోర్టు ఉత్తర్వులతో వాయిదా పడింది. గత నెల 23న 10 మంది ఎంపీటీసీలు ఎంపీపీపై అవిశ్వాసం ప్రవేశపడుతూ ఆర్డీవోకు నోటీసులు అందజేశారు. అయితే ఆర్డీఓ ఆదేశాల మేరకు అధికారులు ఈ రోజు అవిశ్వాస తీర్మాణంపై ప్రత్యేక సమావేశంకు మండల పరిషత్ మీటింగ్ హాల్ లో బుధవారం ఏర్పాట్లు చేయగా, ఎంపీటీసీలు 10 మంది హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ నర్సింహామూర్తి మాట్లాడుతూ ఎంపీపీ విమల కోర్టును ఆశ్రయించగా, స్టే మంజూరు చేసినట్లు తెలిపారు. కోర్టు నుంచి అందిన ఉత్తర్వులనుసరించి సమావేశం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు, తదుపరి కోర్టు ఉత్తర్వుల మేరకు నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు. బిల్ల కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఎస్ఐ లు తీగల అశోక్, వెంకట్రావులు పోలీస్ సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# వంతడుపులలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**జమ్మికుంట,జనవరి10 ( నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని వంతడుపుల గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలని గడపగడపకు చేరే విధంగా భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, బ్యాంక్ నోడల్ ఆఫీసర్ మంగీలాల్ ఎల్ఈడి స్క్రీన్ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 30 రకాల శాఖల అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి వివిధ పథకాలను వివరించి,వాటి ద్వారా ప్రజలు ఏవిధంగా లబ్ధి పొంది అభివృద్ధి చెందవచ్చునో తెలిపారు.కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం,ఆహార భద్రత పథకం, ఉపాధి హామీ పథకం లాంటి 15 ముఖ్యమైన పథకాల గురించి తెలిపారు.అనంతరం ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాఖ్ చట్టాలను రద్దు చేసి దేశాన్ని సుసంపన్న, సుభిక్ష, శక్తిశాలీగా మార్చిన ధీరుడు నరేంద్ర మోదీ అని సింగిరెడ్డి తిరుపతి రెడ్డి గారు అన్నారు. 4 కోట్ల మందికి ఇండ్లు, ఇంటింటికీ మరుగుదొడ్లు, 10 కోట్ల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఉచిత కరోనా వాక్సిన్, 80 కోట్ల మందికి ఉచిత బియ్యంతో అనునిత్యం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మన వీరుడు నరేంద్రమోదీ జీ అని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ ఇల్లందకుంట మండల ప్రధానకార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి, చిప్పతి శ్రీకాంత్,కిషన్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి, మహేందర్, తెలంగాణా గ్రామీణ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ మంగీలాల్,ఇల్లందకుంట మెడికల్ ఆఫీసర్ తులసిదాస్, మోహన్ రెడ్డి హెల్త్ డిపార్ట్మెంట్, దేవేందర్ రెడ్డి టీబీ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ ల ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించాలి

**బోథ్, జనవరి 10(నినాదం న్యూస్ ) :** ఫిబ్రవరి 15 సేవాలాల్ మహరాజ్ జయంతి 15ఫిబ్రవరి నాడు సాధారణ సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలని గోర్ సేవాసభ్యులు చౌహన్ అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా గోర్ సేనా సభ్యులు బుధవారం బోథ్ నియోజక వర్గ శాసనసభ్యులు జాదవ్ అనీల్ కలిసి గోర్ సేనా లెటర్ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోర్ సేనా సభ్యులు జాదవ్ శశి నాయక్ , రాథోడ్ దేవిదాష్ నాయక్ , జాదవ్ రవి నాయక్ రాథోడ్ రాజేందర్ తదితరులు ఉన్నారు.



# కేజీబీవీ పాఠశాలలో

# ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

## ఎంపీపీ ఆధ్వర్యంలో బాలికలకు ముగ్గుల పోటీలు

## విద్యార్థినులకు వాలీబాల్ కిట్ అందించిన ఎస్సై





**ఆళ్లపల్లి, జనవరి 10 నినాదం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలకు సెలవుల దృష్ట్యా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థినులకు ముందస్తుగా ఉత్సవాలు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వి.పద్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బుధవారం జరిగాయి. ఈ సంక్రాంతి ఉత్సవాలకు స్థానిక ఎంపీపీ కోంద్రు మంజు భార్గవి, పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అందులో భాగంగానే విద్యార్థినులు ఓ వరుస క్రమంలో నిలబడి కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ, ఎస్సైలను కరతాల ధ్వనులు, మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ చూపిన ఐదుగురు బాలికలకు , అంగ వైకల్యం ఉన్నా తోటి బాలికలతో పోటీలో నిలబడినందుకు ఓ బాలికకు ప్రత్యేక బహుమతి అలాగే పోటీలో పాల్గొన్న మిగతా బాలికలకు సైతం ఎంపీపీ కోంద్రు మంజు భార్గవి సౌజన్యంతో బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం క్రీడల్లో సైతం బాలికలు రాణించాలని వారికి ప్రోత్సాహకంగా ఎస్సై రతీష్ వాలీబాల్ కిట్ ను బహుమతిగా అందజేశారు. తదనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థినులను ఎస్సై, ఎంపీపీ, విద్యాలయం సిబ్బంది పూలతో దీవించారు. ముగింపు కార్యక్రమంగా విద్యార్థులు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పెషల్ ఆఫీసర్ పద్మ, టీచర్లతో కలిసి నృత్యం చేస్తూ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం చాట్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం వేతనాలు చట్టాల సవరణ చేపట్టాలి

**మహేశ్వరం, జనవరి 10 (నినాదం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం విధానాలు వ్యతిరేకంగా వేతన సవరణ చట్టాలు వెంటనే చేపట్టాలని ఎల్ఐసి సిబి 15 నాయకులు నిరసనల లో చంద్రశేఖర్, రఘురామన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ డివిజన్ ఆదేశం మేరకు నగరం సిటీ బ్రాంచ్ 15 లో ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం విధానాల వ్యతిరేకంగా వేతన సవరణ చట్టాలు వెంటనే జరపాలని, రిక్రూట్మెంట్ వెంటనే చేపట్టాలని ఆయన ధర్నాలో డిమాండ్ చేశారు. ప్రజాప్రయోజనాల విధానాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వైఖరిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సిబి 15 ఉద్యోగుస్తుల సిబ్బంది నాయకులు భారతి, దివ్య మరియు అధికారులు, పద్మావతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

# లంబాడాలను ఎస్టీ జాబిత నుండి తొలగించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం



**ఆదిలాబాద్ జనవరి 10(నినాదం న్యూస్) :** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మవా ల మండల కేంద్రము కొమురం భీమ్ కాలనీ లోని ఆదివాసి కమ్యూనిటీ హాల్ యందు సమావేశం ఏర్పాటు చేసి అదిలాబాద్ అర్బన్ మవల మండల కమిటీలు ఏకగ్రవంగా ఎన్నుకోవడం జరిగింది. తుడుం దెబ్బ నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులు గ వచ్చిన తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గొడం గణేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, కొడప నగేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమ్ర శ్యామ్ రావు ఆదిలాబాద్ జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షులు మాట్లాడుతు చట్ట బద్దత లేని లంబాడాలను ఎస్టీ జాబిత నుండి తొలగించే వరకు రాజ్యాంగ బద్దంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు డిమాండ్ చేశరు . భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ను విరుద్దంగా చట్ట సభలో ఆమోదం లేని లంబాడాల వలన తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్ లో ఆదివాసీ లకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసరు , మా పోరాటానికి ప్రజా రాజకీయ న్యాయపోరాటాలను కలుపుకుంట శాస్త్రియ పద్ధతి లో ఉద్యమాన్ని కొనసాగిస్తాము ఆదివాసీ గుడాలలో కనీస నీటి సౌకర్యాలు రోడ్డు వైద్య, వ్యవస్థ పై జిల్లా ఉన్నత అధికారులు స్థానిక ఎమ్మెల్యే తాగు చొరవ తీసుకొని శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రజా పోరాటం తో ఎన్ని అంతరాలు ఎదురైన ఉద్యమాన్ని కొనసాగిస్తామని డిమాండ్ చేస్తున్నాము. తద్నంతరం తుడుం దెబ్బ అదిలాబాద్ పట్టణ కమిటీ మరియు మావల్ల మండల కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పట్టణ అధ్యక్షులుగా మడావి డిగాంబార్ కార్యనిర్వాన అధ్యక్షులుగా అనక గంగారం మావాల మండల అధ్యక్షులుగా మేడ్మ ముకుంద్ ప్రధాన కార్యదర్శి గా పంద్రం గంబిర్ లను ఎన్నుకున్నరు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు గోడం గణేష్. కొడప నగేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, కుమ్మర శ్యామ్ రావు, పూర్క బాపూరావు తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వెట్టి మనోజ్ ప్రధాన కార్యదర్శి గేదం భారత్ జిల్లా ఉపాధ్యక్షులు . సలాం వరుణ్ (ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుమ్ర నాణేష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సోయం లలిత భాయి మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు మార్స్ కొల భారత్ డివిజన్ ఉపాధ్యక్షులు అతరం గణపతి డివిజన్ ఉపాధ్యక్షులు మరియు డివిజన్ మండల కమిటీ సభ్యులు ఆదివాసి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులం కాదు సేవకులం

- ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం మాది
- బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిని బయటకు తీస్తాం
- కూసుమంచి సభలో కామెంట్స్ చేసిన మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**పాలేరు, జనవరి 10(నినాదం న్యూస్):** కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీటింగ్ లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్ చేశారు. ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో ఏ మీటింగ్ పెట్టిన కేసీఆర్ డబ్బు అహంకారం తో ఉన్న వారిని గెలిపించొద్దనే స్లోగన్ ఇచ్చారని అవేదన తో మాట్లాడారు. మనం అధికారంలో ఉన్నామా,ముఖ్యమంత్రి గా చేసామా,ప్రజల సొమ్ము దోచుకున్నామా,తెర వెనుక వేలాది కోట్లు సంపాదించామా డబ్బు విరజిమ్మడానికి.ప్రజలు వివేకంతో పది సంవత్సరాలు పాలించి ప్రజల గోడు పట్టని ప్రభుత్వాన్ని దించి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులం ప్రజల కష్టాలు తీర్చడానికి ప్రజల సేవకులుగా పనిచేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 6లక్షల 71 వేల కోట్ల అప్పులు చేసిందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేస్తే అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు ప్రవర్తించిన తీరు మీరు చూసారని ఈ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని. ప్రజల కష్టాల్లో పాలు పంచుకునే ప్రభుత్వం తప్ప మాయమాటలు చెప్పే ప్రభుత్వం కాదన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పాము ఈరోజు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి సమీక్ష చేస్తున్నారు.గత ప్రభుత్వం లో చేసిన తప్పులు కనపడతాయాని ఫైళ్లను మాయం చేసే కార్యక్రమం చేపడితే ఆ ఫైళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని మీరు తప్పు చేయకపోతే ఫైళ్లను మాయం చేయాలని ఎందుకు చూసారని ప్రశ్నించారు. ఆనాటి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను వారి తొత్తులకు కట్టబెట్టారు.ఇప్పటికే ఖమ్మం లో రెండు మూడు అంశాలను కలెక్టర్ బయటకు తీశారు.ప్రభుత్వ ఆస్తులను ప్రజలకు చెందే విధంగా చేయడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ మనోధైర్యం తో గౌరవం గా ఉండి మీ కృషితో తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో మీరందరూ భాగస్వామ్యులయి అందరం ప్రజల కోసం పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి పి ఆర్ ఓ సురేష్, రైట్ చాయిస్ సెమినార్ లో ఆకెళ్ళ రాఘవేంద్ర, ప్రొఫెసర్ చింతా గణేష్, ప్రసన్న హరికృష్ణ పాల్గొన్నారు.

## నిత్య కృషీవలుడి రాజకీయ అరంగేంట్రం

(మొదటిపేజీ తరువాయి..)

ఉంటారు. కుడి చేత్తో చేసిన దానం ఎడమచేతికి తెలియకూడదు అనుకునే వ్యక్తి అయన, దాన ధర్మాల విషయంలో దాన కర్ణుడికి సమానం కాకపోయినా, తనకున్నదానిలో నలుగురికి పంచి పెట్టే దయార్థ్ర హృదయం కలవారు.



దేశ భక్తి మాత్రమే కాదు, సురేష్ రెడ్డికి దైవ భక్తి కూడా ఎక్కువే, భగవంతుని పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతా భావం తోనే ఉంటారు, ఇప్పటి వరకు అనేక ఆలయాల పునర్నిర్మాణాలకు తనవంతుగా సహాయసహకారాలు అందించారు. వీటితోపాటు అన్యాయాన్ని ఎదిరించి నిలబడే గుణం కూడా ఆయనలో మెండుగానే ఉంది, కాబట్టి ఇలాంటి గుణగణాలు కలిగిన యువ రక్తమే ఇప్పటి రాజకీయ రంగానికి అవసరం, కుళ్ళిన ఈ వ్యవస్థకి కొత్త నెత్తురేక్కించాలి అని సినీ కవి అన్నారు. అందుకే ఏ అవినీతి మారకా లేని ఇలాంటి వారు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే, ప్రజలకు అందాల్సిన సంక్షేమం పైసలతో సహా అందుతుంది. రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుంది.

ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో ఇటీవలే శాసనసభ ఎన్నికలు ముగిశాయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టింది. ఇక అందరి చూపు రాబోయే లోక్ సభ ఎన్నికలపైనే ఉన్నాయి. దీంతో వివిధ పార్టీలు తమ తమ అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నాయి. ఎన్నికల బరిలో గెలిచేందుకు అస్త్ర శాస్త్రాలను సమకూర్చుకుంటున్నాయి. ఈ క్రమం లో ప్రముఖ వ్యాపారవేత్త ఏలేటి సురేష్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్టు అయన స్వయంగా ప్రకటించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల బరిలో నిలబడతానని చెప్పారు. అందుకు అయన జహీరాబాద్ స్థానాన్ని ఎంచుకున్నానని పేర్కొన్నారు. ఈ విషయమై అయన ఇటీవల భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగా జరిగిన భేటీలో సురేష్ రెడ్డి తనకు బీజేపీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరగా, కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో సురేష్ రెడ్డి కూడా కొంత ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అనుకున్నవి అనుకున్నట్టు జరిగితే బిజినెస్ మెన్ సురేష్ రెడ్డిని, సురేష్ రెడ్డి మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌గా ప్రజలు చూస్తారు. ఆ పదవిని హోదా లా కాకుండా బాధ్యతగా భావించే వ్యక్తి కాబట్టి సురేష్ రెడ్డి ప్రజలకు విస్తృతంగా తన సేవా కార్యక్రమాలను అందిస్తారు.

## ఈనెల 17లోగా ఆన్‌లైన్ పూర్తి చేయాలి...

- అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్...



**కారేపల్లి, జనవరి 10 (నినాదం న్యూస్):** ఈ నెల 17వ తేదీలోగా ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ చేసే పనులు పూర్తి కావాలని అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కారేపల్లి లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఆన్ లైన్ చేసే సమయంలో ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. 41 పంచాయతీల్లో వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలను తాహాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు.

## రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

- క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి
- ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి, ఎస్సై రతీస్

**ఆళ్లపల్లి, జనవరి 10 నినాదం న్యూస్:** ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నీ క్రీడా పోటీలను స్థానిక ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి, ఎస్సై రతీష్ రిబ్బన్ కటింగ్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని క్రీడలు స్నేహ సంబంధాలు పెంపొందించేందుకు దోహదపడతాయని యువత మంచి మార్గంలో నడిచేందుకు ఈ క్రీడలు శారీరక మానసిక ప్రశాంతత నిచ్చేందుకు ఎంతో దోహదం అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య,ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, రెండో వార్డ్ సభ్యులు మొహమ్మద్ ఖయ్యూం, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

